

RISE
RAMU'S INSTITUTE OF SPOKEN ENGLISH

## Ramu's Institute Of Spoken English

# *30 - Days Challenging Course*

**ప్రియమైన విద్యార్థులారా ... మీకు ఒక చిన్న విన్నపము**

ఈ పుస్తకము లోని అన్నీ విషయాలను పేపర్ టు పేపర్ చాలా వివరంగా

వీడియోల రూపకంగా మీకు అందజేస్తున్నాము

ముందుగా వీడియోలను లైను ప్రకారంగా చూస్తూ

ఆ తర్వాత పుస్తకాన్ని తెరిచి చూడండి సింపుల్‌గా ప్రతి విషయము అర్థమవుతుంది...

వీడియోలు చూసినా, పుస్తకము చదివినా అర్థము కాకపోతే

క్రింద ఇవ్వబడిన నంబరుకు కాల్ చేసి... మీ సందేహాలను అడిగి తెలుసుకోగలరు ....

***I wish you all the best***

**Written & Edited By**

**D.H. Ramu ( Adoni )**

**Cell : 9390495239**

Rise - Ramu's Institute Of Spoken English - Printed - Books - Available - Ramu : ( 0 ) 9390495239

Rise - Ramu's Institute Of Spoken English - Printed - Books - Available - Ramu : ( 0 ) 9390495239

Rise - Ramu's Institute Of Spoken English - Printed - Books - Available - Ramu : ( 0 ) 9390495239

Rise - Ramu's Institute Of Spoken English - Printed - Books - Available - Ramu : ( 0 ) 9390495239

RISE
RAMU'S INSTITUTE OF SPOKEN ENGLISH

***Director***

**D.H. Ramu**
**(Adoni)**

***Printed & Published by :***

**RISE**
**Ramu's Institute Of Spoken English ,**
**Opp : Govt.General Hospital,**
**Beside : Apollo Pharmacy ( Medical Stores ),**
**Kurnool - 518002.**
**Phone: (+91) 9390495239**
**E-mail: ramuy9845@gmail.com**
**Website : ramuspokenenglish.com**

**Copy rights are reserved by the Publishers**

This is Ramu's Institute of Spoken English (RISE) classroom study material.
No part of this book or any portion thereof may not be reproduced in any form (photocopy, photographs, scanning etc.)
The author and Publishers experience and hard work used all sincere efforts with social commitment and the courtesy of many references in preparing this book to reach the students and common people ...
For Franchisee inquiries, you may contact at the given address and telephone numbers.
Any unauthorized reproduction of this material will be immediately dealt with legally.

ఈ పుస్తకములో ఏ - ఏ విషయాలను - మనం నేర్చుకోవచ్చు ?

# Content

# Practice

# All Sentences

+ - ? -?

Rise - Ramu's Institute Of Spoken English - Printed - Books - Available - Ramu : ( 0 ) 9390495239

Rise - Ramu's Institute Of Spoken English - Printed - Books - Available - Ramu : ( 0 ) 9390495239

Rise - Ramu's Institute Of Spoken English - Printed - Books - Available - Ramu : ( 0 ) 9390495239

Rise - Ramu's Institute Of Spoken English - Printed - Books - Available - Ramu : ( 0 ) 9390495239

# INTRODUCTION

According to their use in a sentence, all the words in English are divided into eight parts. They are called 'Parts of Speech'.

ఒక వాక్యములో అవి చేయు పనిని బట్టి, ఇంగ్లీషులోని పదములన్నియు 8 భాగములుగా విభజింపబడును. వీటినే 'Parts of Speech' అందురు. అవి

| | | | |
|---|---|---|---|
| 1. Noun | 2. Pronoun | 3. Verb | 4. Adjective |
| 5. Adverb | 6. Preposition | 7. Conjunction | 8. Interjection |

English భాషలో ఈ విధముగా 8 భాగములున్నప్పటికీ, వీటన్నింటిలో Verb చాలా ముఖ్యమైనది. ఇంగ్లీషులో Verb లేకుండా మనం వాక్యం చెప్పలేము.

పూర్తి అర్థముతో ఒక వాక్యము చెప్పటకు సరియైన 'Verb Form' ఉపయోగించవలెను. కనుక ముందుగా Verb గురించి తెలుసుకొందము.

**What is a Verb?**

A Verb is a word used to denote an action, a state or a possession.

(Doing - Being - Having)

(చేయుట - ఉండుట - కలిగియుండుట)

మనము ఎల్లప్పుడు ఏదో ఒక పని చేయుచుందుము.

మనము చేయు పనులను గురించి ఇతరులకు సూచించుచుందుము. మనము చేయు పనులను సూచించు మాటలను English Grammar లో "Verb' అందురు. ఇటువంటి Verbs ఇంగ్లీషు భాషలో చాలా ఉన్నవి.

మనము తెలుగులో చెప్ప ప్రతి పనిని సూచించు మాటకు ఇంగ్లీషులో అనువాద పదమున్నది.

ఉదాహరణకు :

'వెళ్లుట' అని చెప్పటకు 'go'
'చూచుట' అని చెప్పటకు 'see'
'తినుట' అని చెప్పటకు 'eat'
'చదువుట' అని చెప్పటకు 'read'
'ఆడుట' అని చెప్పటకు 'play'

ఈ విధముగా మనము ఏ పనిని గురించి చెప్పవలెనన్ననూ, ఇంగ్లీషులో దానికి సరియైన అనువాద పదము ఉండును.

ఇక్కడ మనము ఒక ముఖ్యమైన విషయము గమనించవలెను. ఒక పనిని సూచించు మాటను Verb అందురు అని చెప్పకొనియున్నాము కదా! ఇంగ్లీషులో ప్రతి Verb కు మూడు రూపములుండును. వీటినే 'Conjugative Forms' అందురు.

ఈ మూడు రూపములను Grammar లో Present Form, Past Form మరియు Past Participle అందురు.

కాని Spoken English కి సంబంధించినంతవరకు ఈ మూడు రూపములను సులభముగా గుర్తించుటకు వీలుగా, వీటిని వరుసగా మొదటి దానిని I Form అనియు, రెండవ దానిని II Form అనియు, మూడవ దానిని III Form అనియు చెప్పకొనవచ్చును.

ఈ Course లోని ప్రతి Chapter లో ప్రతి చోట ఈ I, II, III Forms ప్రయోగము జరుగుచునే యుండును. కనుక Verb కు గల మూడు రూపములను బాగుగా అర్థం చేసుకొనవలెను.

**I Form అనగా Verb యొక్క మొదటి రూపము.**

**II Form అనగా Verb యొక్క రెండవ రూపము.**

**III Form అనగా Verb యొక్క మూడవ రూపము.**

**ఉదాహరణకు :**

| I Form | II Form | III Form |
|---|---|---|
| go | went | gone |
| see | saw | seen |
| eat | ate | eaten |
| buy | bought | bought |
| do | did | done |
| give | gave | given |

ఈ విధముగా ఇంగ్లీషులోని ప్రతి Verb కు మూడు రూపములుండును. అన్ని Verbలయొక్క 3 రూపములు మనకు తెలిసియుండకపోవచ్చు. వీటి రూపములను క్రమముగా practice ద్వారా నేర్చుకొనవచ్చును.

Verb యొక్క I Form, II Form, III Formలలో మనకు Confusion ఉన్నయెడల ఈ notes follow అగుట కష్టముగా ఉండును. అందువలన ముందుగా అసలు "Verb' అనగా ఏమిటి? దానికి ఎన్నిరూపములుండును? ఏ రూపమును ఏమందురు? అను విషయములు పూర్తిగా అర్థమగునట్లు తెలుసుకొనవలెను. Verb అనగా ఏమిటో తెలిసికొని, Verb యొక్క I, II, III forms తెలుసుకొనిన తరువాత ఏ form ను ఎప్పుడు, ఏవిధంగా ఉపయోగించవలెనో rule తెలుసుకొని, practice చేయుట కష్టము కాదు. చాలా సులభముగా Verb యొక్క సరియైన రూపమును వాక్యములో ఉపయోగించవచ్చును.

## INTRODUCTION మరల ఒకసారి బాగా అర్థమగునట్లు చదవండి.

**ఇంతవరకు మనము ఏమి నేర్చుకున్నాము?**

- Parts of Speech అన్నింటిలో Verb చాలా ముఖ్యమైనది.
- ఒక పనిని సూచించు మాటను Verb అందురు.
- ఇంగ్లీషులోని ప్రతి Verb కు మూడు రూపములుండును.
- ఈ మూడు రూపములు వరుసగా I Form, II Form, III Form అందురు

ఇప్పడు Verb యొక్క I Form ఏ విధముగా ఉపయోగించవలెను ?
II Form ఏ విధముగా ఉపయోగించవలెను?
III Form ఏ విధముగా ఉపయోగించవలెను ?

ఒక్కొక్క దానిని గురించి వివరంగా నేర్చుకొందము.

# REGULAR ACTION - POSITIVE FORM

మనము రెగ్యులర్‌గా కొన్ని పనులు , అలవాటుగా కొన్ని పనులు చేయుచుందుము. మన అలవాట్లను, మనము రెగ్యులర్‌గా చేయు పనులను ఇతరులకు సూచించుచుందుము.

[redacted]

- **మా father ప్రతి నెల camp వెళతారు.**
- **ఆమె ప్రతి నవల కొంటుంది.**
- **వారు ప్రతి నెల meeting కి హాజరు అవుతారు.**
- **మా brother చాలా hard work చేస్తాడు.**

పై వాక్యములు ఒకరు రెగ్యులర్‌గా లేక అలవాటుగా చేయు పనులను సూచించుచున్నవి.

**ఈ విధముగా ప్రతి రోజు, ప్రతివారం, ప్రతి నెల, ప్రతి సంవత్సరం, ఎల్లప్పుడు, తరచుగా, సాధారణంగా పదే పదే,మరల మరల రెగ్యులర్ గా లేక అలవాటుగా చేయు ఒక పనిని సూచించుటకు**

**" I form of the Verb" ఉపయోగించవలెను.**

* **Note :**

వాక్యములోని subject **'He' 'She' 'It'** (III Person, Singular Number) అయినప్పుడు Verb కు **'s'** గాని **'es'** గాని, **'ies'** గాని చేర్చవలెను.

## EXAMPLES

1. నేను ప్రతి ఉదయం Hindu చదువుతాను.
   I **read** the Hindu every morning.
2. మేము ప్రతి ఆదివారం special class కి attend అవుతాము.
   We **attend** the special class every Sunday.
3. మా brother నన్ను studies లో బాగా ప్రోత్సహిస్తాడు.
   My brother **encourages** me well in my studies.
4. మా father నాకు ప్రతి నెల money పంపు తారు.
   My father **sends** me money every month.
5. ఆమె ప్రతి సంవత్సరం birthday జరుపు కుంటుంది.
   She **celebrates** her birthday every year.
6. వారు ప్రతి సంవత్సరం జనవరిలో తిరుమల సందర్శిస్తారు.
   They **visit** Tirumala in January every year.
7. నేను ప్రతి ఉదయం walk కి వెళ్తాను.
   I **go** for a walk every morning.
8. మేము ప్రతి ఆదివారం test వ్రాస్తాము.
   We **write** a test every Sunday.
9. మా English lecturer చాలా బాగా teach చేస్తారు.
   Our English lecturer **teaches** us very well.
10. మా mother ప్రతి శనివారం ఉపవాసం వుంటుంది.
    My mother **fasts** every Saturday.

11. వారు ప్రతి సంవత్సరం మార్చిలో income tax చెల్లిస్తారు.
They **pay** income tax in March every year.

12. వైజాగ్‌లో తరచుగా వర్షం పడుతుంది.
It often **rains** in Vizag.

13. నేను ప్రతి రోజు ఆఫీసుకి బస్సులో వెళతాను.
**I go** to office by bus every day.

14. Irfan Pathan చాలా fast గా bowl చేస్తాడు.
Irfan Pathan **bowls** very fast.

15. మా ప్రిన్సిపాల్ ఎల్లప్పుడు English మాట్లాడు తారు.
Our Principal always **speaks** English.

16. కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఒంగోలుకి ఉదయం 10 గం॥ 10 ని॥కు వస్తుంది.
The Krishna Express **arrives** in Ongole at 10.10 a.m.

17. అతడు తరచుగా తన friends కి help చేస్తుంటాడు.
He often **helps** his friends.

18. మా Physics lecturer ప్రతి lesson కి notes dictate చేస్తారు.
Our Physics lecturer **dictates** notes for every lesson .

19. కమలహాసన్ కామెడీ scenes లో బాగా act చేస్తాడు.
Kamal Hassan **acts** well in comedy scenes.

20. శ్రీ చంద్రబాబు తరచుగా పార్టీ నాయకులతో చర్చిస్తుంటారు.
Sri Chandra Babu often **discusses** with the party leaders.

## EXERCISE

**ఈ వాక్యములు English లోనికి translate చేయండి.**

1. నేను ప్రతి రోజు diary వ్రాస్తాను.
2. మేము ప్రతి ఆదివారం match ఆడుతాము.
3. మా father నాకు తరచుగా advise చేస్తుంటారు.
4. మా brother ఎల్లప్పుడు class లో first rank పొందుతుంటాడు.
5. ఆమె north Indian dishes బాగా తయారు చేస్తుంది.
6. వారు ప్రతి సంవత్సరం కాలేజిలో tour నిర్వహిస్తారు.
7. Trains తరచుగా late గా నడుస్తుంటాయి.
8. నేను ప్రతి ఆదివారం మా native place కి వెళతాను.
9. మేము ప్రతి విషయం మా father తో discuss చేస్తాము.
10. మా sister ఎప్పుడూ నవలలు చదువు తూంటుంది.
11. అతడు ప్రతి important point note చేసుకుంటాడు.
12. శ్రీ వాజ్‌పేయి ఎక్కువగా హిందీలో ప్రసంగిస్తారు.
13. మా ఆఫీసర్ మంచి dignity maintain చేస్తారు.
14. ఆమె guests ని బాగా treat చేస్తుంది.
15. నేను ప్రతి రోజు 9 p.m. కి ETV లో వార్తలు చూస్తాను.

Z

# NEGATIVE FORM

మనము కొన్ని పనులు అలవాటులేక, వీలుపడక అసలు చేయము. ఒక్కొక్కసారి మనము ఇతరులతో మాట్లాడుచున్నప్పుడు ఒకరు అలవాటులేక అసలెప్పటికీ చేయని ఒక పనిని గురించి సూచించుచుందుము.

| | |
|---|---|
| J **నేను అసలు కాఫీ త్రాగను.** | J **మేము అసలు money అప్పుచేయము.** |
| J **అతడు అసలు ఎవరిమాటా వినడు.** | J **ఆమె అసలు birth day జరుపుకొనదు.** |
| J **వారు అసలు taxes చెల్లించరు.** | J **అతడు అసలు ఎవరినీ నమ్మడు.** |

పై వాక్యములు అసలు ఎప్పటికీ చేయని పనులను సూచించుచున్నవి.

**ఈ విధముగా అలవాటులేక గాని, వీలుపడక గానీ, ఇష్టములేక గానీ మనము లేక వేరొకరు అసలెప్పటికీ చేయని ఒక పనిని సూచించుటకు**

**"Donot / Doesnot + I form of the Verb" ఉపయోగించవలెను.**

* **Note :** వాక్యములో

**'I', 'We', 'You', 'They'** – subject గా వున్నపుడు **'do not'** వచ్చును.

**'He', 'She', 'It'** - subject గా ఉన్నప్పడు **'does not'** వచ్చును.

# EXAMPLES

1. నేను అసలు నవలు చదవను.
   I **donot read** novels at all.
2. మేము అసలు work neglect చేయము.
   We **donot neglect** our work at all.
3. మా brother అసలు hard work చేయడు.
   My brother **doesnot work** hard.
4. ఆమె అసలు ఎవరితో మాట్లాడదు.
   She **does not talk** to anybody.
5. వారు అసలు rules strict గా పాటించరు.
   They **donot follow** rules strictly.
6. Tamil Nadu Express Ongole station లో ఆగదు.
   The Tamil Nad Express **does not stop** in Ongole station.
7. నేను అసలు టీ.వి. లో తెలుగు సీరియల్లు చూడను.
   I **donot watch** Telugu serials on T.V. at all.
8. అతడు అసలు ఎవరినీ care చేయడు.
   He **doesnot care** anybody.
9. ఆమె అసలు functions కి attend అవ్వదు.
   She **doesnot attend** functions at all.
10. వారు ఆదివారం shop open చేయరు.
    They **donot open** the shop on Sunday.
11. నేను అసలు non-vegetarian items తీసుకోను.
    I **donot take** non-veg. items at all.

12. అతడు అసలు ఎవరికీ help చేయడు.
He **does not help** anybody at all.

13. వారు అసలు మన పండుగలు జరుపరు.
They **donot celebrate** our festivals at all.

14. నేను అసలు ఇతరుల విషయం జోక్యం చేసుకోను.
I **donot interefere** in others matter.

15. మా officer అసలు dignity maintain చేయరు.
Our officer **doesnot maintain** dignity at all.

16. వారు అసలు money పొదుపు చేయరు.
They **donot save** money at all.

17. మా Chemistry lecturer అసలు notes dictate చేయరు.
Our Chemistry lecturer **doesnot dictate** notes at all.

18. ఆమె అసలు బస్సులో ప్రయాణం చేయదు.
She **doesnot travel** by bus at all.

19. మా principal అసలు తెలుగు మాట్లాడరు.
Our Principal **doesnot speak**Telugu at all.

20. ఆమె అసలు modern dress ధరించదు.
She **does not wear** modern dress at all.

## EXERCISE

**ఈ వాక్యములు English లోనికి translate చేయండి.**

1. నేను అసలు Hindi movies చూడను.
2. మేము అసలు Sunday work చేయము.
3. ఆమె అసలు guest-లను సరిగా treat చేయదు.
4. అతడు అసలు friends తో move అవడు.
5. వారు అసలు programmes లో పాల్గొనరు.
6. అతడు రెగ్యులర్‌గా office కి రాడు.
7. నేను అసలు smoke చేయను.
8. మేము అసలు guides follow అవము.
9. అతడు అసలు juniors ను encourage చేయడు.
10. అతడు అసలు దేవుని నమ్మడు.
11. వారు regular గా rent pay చేయరు.
12. అతడు అసలు నిరుత్సాహపడడు.
13. మా brother అసలు work పై concentrate చేయడు.
14. వారు అసలు వస్తువులు అప్పు ఇవ్వరు.
15. మేము అసలు time waste చేయము.

Z